# శ్రీరామనామ సంకీర్తనము



# శ్రీరామనామ సంకీర్తనము

శ్రీరామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రామనామము రామనామము

శ్రీమదఖిల రహస్యమంత్ర విశేషధామము రామనామము ॥రా॥
దారినొంటిగ నడచువారికి తోడునీడే రామనామము॥ ॥రా॥
నారదాది మహామునీంద్రులు నమ్మినది శ్రీరామనామము॥ ॥రా॥
కోరి కొలచిన వారి కెల్లను కొంగుబంగరు రామనామము॥ ॥రా॥
పాహి కృష్ణాయనుచు ద్రౌపది పలికినది శ్రీరామనామము॥ ॥రా॥
ఆలుబిడ్డల సౌఖ్యముకన్న అధికమైనది రామనామము॥ ॥రా॥
నీవు నేనను భేదమేమియు లేక యున్నది రామనామము॥ ॥రా॥
ఇడాపింగళ మధ్యమందున యిమిడియున్నది రామనామము॥ ॥రా॥
అండ పిండ బ్రహ్మాండముల కాధారమైనది రామనామము॥ ॥రా॥
గౌరికిది యుపదేశనామము కమలజుడు జపియించు నామము॥ ॥రా॥
గోచరంబగు జగములోపల గోప్యమైనది రామనామము॥ ॥రా॥
బహ్మసత్యము జగన్మిథ్యా భావమే రామనామము॥ ॥రా॥
వాదభేదాతీతమగు వైరాగ్యమే శ్రీరామనామము॥ ॥రా॥

భక్తితో భజియించువారికి ముక్తినొసగును రామనామము॥ ॥రా॥
భగవదర్పిత కర్మపరులకు పట్టుబడు శ్రీరామనామము॥ ॥రా॥
ఆదిమధ్యాంతాది రహిత మనాది సిద్ధము రామనామము॥ ॥రా॥
సకల జీవులలోన వెలిగే సాక్షిభూతము రామనామము॥ ॥రా॥
జన్మమృత్యు జరాదివ్యాధులజక్కబరచును రామనామము॥ ॥రా॥
ద్వేషరాగ లోభమోహములను ద్రెంచునది శ్రీరామనామము॥ ॥రా॥
ఆంజనేయుని వంటి భక్తుల కాశ్రయము శ్రీరామనామము॥ ॥రా॥
సృష్టిస్థితి లయకారణంబగు సూక్ష్మరూపము రామనామము॥ ॥రా॥
శిష్టజనముల దివ్యదృష్టికి స్పష్టమగు శ్రీరామనామము॥ ॥రా॥
సాంఖ్యమెరిగెడి తత్త్వవిదులకు సాధనము శ్రీరామనామము॥ ॥రా॥
యుద్ధమందు మహోగ్రరాక్షస యాగధ్వంసము రామనామము॥ ॥రా॥
రాకడయు పోకడయు లేనిది రమ్యమైనది రామనామము॥ ॥రా॥
ఆత్మసంయమయోగ సిద్ధికి ఆయుధము శ్రీరామనామము॥ ॥రా॥
నిర్వికారము నిర్వికల్పము నిర్గుణము శ్రీరామనామము ॥రా॥
కోటిజన్మల పాపమెల్లను రూపుమాపును శ్రీరామనామము॥ ॥రా॥
సత్వ రజస్తమోగుణముల కతీతమైనది శ్రీరామనామము॥ ॥రా॥
ఆగామి సంచిత ప్రారబ్ధములను హరియించునది శ్రీరామనామము॥ ॥రా॥

ఆశ విడచిన తృప్తులకు ఆనందమొసగును రామనామము॥ ॥రా॥
ప్రణవమను "ఓం" కార నాదబ్రహ్మమే శ్రీరామనామము॥ ॥రా॥
మనసు స్థిరముగ నిలుపగలిగెడి మంత్రరాజము శ్రీరామనామము॥ ॥రా॥
జన్మమృత్యు రహస్య మెరిగి జపించవలె శ్రీరామనామము॥ ॥రా॥
విషయవాసన లెల్ల విడచిన విదితమగు శ్రీరామనామము॥ ॥రా॥
పసితనంబున నభ్యసించిన పట్టుబడు శ్రీరామనామము॥ ॥రా॥
సర్వమతములలోని తత్త్వసారమే శ్రీరామనామము॥ ॥రా॥
నిర్మలంబుగ శోధచేసిన నేర్పడగు శ్రీరామనామము॥ ॥రా॥
విజ్ఞుడగు గురునాశ్రయించిన విశదమగు శ్రీరామనామము॥ ॥రా॥
జీవితంబున నిత్యజపముగ జేయవలె శ్రీరామనామము॥ ॥రా॥
మరణకాలమునందు ముక్తికి మార్గమగు శ్రీరామనామము॥ ॥రా॥
పాలుమీగడ పంచదారల పక్వమే శ్రీరామనామము॥ ॥రా॥
ఎందరో మహానుభావుల డెందమాయెను శ్రీరామనామము॥ ॥రా॥
తుంటరీ కామాదులను మంటగలుపునది శ్రీరామనామము॥ ॥రా॥
మేరుగిరి శిఖరాగ్రమందున మెరయుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥
సిద్ధమూర్తులు మాటిమాటికి చేయునది శ్రీరామనామము॥ ॥రా॥
వెంటతిరిగెడి వారికెల్లను కంటిపాపే రామనామము॥ ॥రా॥

ముదముతో సద్భక్తిపరులకు మూలమంత్రము రామనామము॥ ॥రా॥
కుండలిని భేదించి చూచిన పండువెన్నెల రామనామము॥ ॥రా॥
గరుడగమనాదులకైన కడు రమ్యమైనది రామనామము॥ ॥రా॥
ధాతవ్రాసిన వ్రాతతుడిచెడి దైవమే శ్రీరామనామము॥ ॥రా॥
పుట్టతానై పాముతానై బుస్సకొట్టును రామనామము॥ ॥రా॥
అష్టదళముల కమలమందున నమరియున్నది రామనామము॥ ॥రా॥
అచలమై ఆనందమై పరమాణువైనది శ్రీరామనామము॥ ॥రా॥
జపతపంబుల కర్తమైనది జగతిలో శ్రీరామనామము॥ ॥రా॥
జ్ఞానభూముల నేడు గడచిన మౌనదేశము శ్రీరామనామము॥ ॥రా॥
తత్త్వశిఖరమునందు వెలిగే నిత్యసత్యము శ్రీరామనామము॥ ॥రా॥
దట్టమైన గాఢాంధకారమును రూపుమాపును శ్రీరామనామము॥ ॥రా॥
పంచభూతాతీతమగు పరమాత్మ తత్త్వము శ్రీరామనామము॥ ॥రా॥
పండువెన్నెల కాంతిగలిగిన బ్రహ్మనాదము శ్రీరామనామము॥ ॥రా॥
నిజస్వరూపము బోధకంబగు తారకము శ్రీరామనామము॥ ॥రా॥
రజతగిరి పతికినెప్పుడు రమ్యమైనది శ్రీరామనామము॥ ॥రా॥
శివుడు గౌరికి బోధచేసిన చిన్మయము శ్రీరామనామము॥ ॥రా॥
సకల సద్గుణ నిలయమగు పరిపూర్ణతత్త్వమే శ్రీరామనామము॥ ॥రా॥

అంబరీషుని పూజలకు కైవల్యమొసగిన శ్రీరామనామము॥ ॥రా॥

అల కుచేలుని చేతి అటుకుల నారగించిన శ్రీరామనామము॥ ॥రా॥

ఆత్మలో జీవాత్మ తానై అలరుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

ఆత్మతపమును సల్పువారికి ఆత్మయజ్ఞము శ్రీరామనామము॥ ॥రా॥

కర్మనేత్ర ద్వయము చేతను కానరానిది శ్రీరామనామము॥ ॥రా॥

జానకీ హృత్కమలమందున నలరుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

చిత్తశాంతిని కలుగజేసెడి చిత్స్వరూపము శ్రీరామనామము॥ ॥రా॥

చావుపుట్టుకలులేని పరమపదమై వెలయుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

ముక్తి రుక్మాంగదున కొసగిన మూలమంత్రము శ్రీరామనామము॥ ॥రా॥

మూడునదులను దాటివారికి మోక్షలక్ష్మియే శ్రీరామనామము॥ ॥రా॥

మోహమను మంత్రార్థవిదులకు సోమపానము శ్రీరామనామము॥ ॥రా॥

చూపు మానస మొక్కటై చూడవలసినది శ్రీరామనామము॥ ॥రా॥

త్రిపుట మధ్యము నందు వెలిగే జ్ఞానజ్యోతియే శ్రీరామనామము॥ ॥రా॥

దూరదృష్టియు లేనివారికి దుర్లభము శ్రీరామనామము॥ ॥రా॥

బంధరహిత విముక్తిపథమగు మూలమంత్రము శ్రీరామనామము॥ ॥రా॥

బ్రహ్మపుత్ర కరాబ్జవీణా పక్షమైనది శ్రీరామనామము॥ ॥రా॥

భక్తితో ప్రహ్లాదుడడిగిన వరమునొసగెను శ్రీరామనామము॥ ॥రా॥

నీలమేఘశ్యామలము నిర్మలము శ్రీరామనామము॥ ॥రా॥

ఎందుజూచిన యేకమై తావెలయుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

రావణానుజ హృదయపంకజ రాచకీరము శ్రీరామనామము॥ ॥రా॥

రామతత్త్వము నెరుగువారికి ముక్తితత్త్వము శ్రీరామనామము॥ ॥రా॥

వేదవాక్య ప్రమాణములచే అలరుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

శరణు శరణన విభీషణునకు శరణ మొసగిన శ్రీరామనామము॥ ॥రా॥

శాంతి, సత్య, అహింస సమ్మేళనమే శ్రీరామనామము॥ ॥రా॥

సోమసూర్యాదులను మించిన స్వప్రకాశము రామనామము ॥రా॥

'సోహ'మ్మను మంత్రార్థవిదుల దేహముక్తియే శ్రీరామనామము॥ ॥రా॥

ఉపనిషద్వాక్యములచేతనే యొప్పుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

దాసులను రక్షించదయగల ధర్మనామము రామనామము॥ ॥రా॥

నాదమే బ్రహ్మాండమంతయు నావరించును రామనామము॥ ॥రా॥

రాక్షసులను తరిమికొట్టిన నామమే శ్రీరామనామము॥ ॥రా॥

మోక్షమివ్వగ కర్తతానై మ్రోగుచున్నది శ్రీరామనామము॥ ॥రా॥

శాంతిగా ప్రార్థించువారికి సౌఖ్యమైనది శ్రీరామనామము॥ ॥రా॥

రామనామ స్మరణజేసిన క్షేమమొసగును శ్రీరామనామము॥ ॥రా॥

పెద్దలను ప్రేమించువారికి ప్రేమనిచ్చును శ్రీరామనామము॥ ॥రా॥

ఆత్మశుద్ధిని గన్నవారికి అధికమధురము శ్రీరామనామము॥ ॥రా॥

గుట్టుగా గురుసేవచేసిన గుణములొసగును శ్రీరామనామము॥ ॥రా॥

బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు నిష్ఠమైనది శ్రీరామనామము॥ ॥రా॥

పరమపదము చేరుటకు దారిచూపునది శ్రీరామనామము॥ ॥రా॥

తల్లివలె రక్షించు సుజనుల నెల్లకాలము శ్రీరామనామము॥ ॥రా॥

జ్ఞానులకు ఆత్మానుభవజ్ఞానమే శ్రీరామనామము॥ ॥రా॥

మంగళంబగు భక్తితో పాడిన శుభకరంబగు శ్రీరామనామము॥ ॥రా॥

రాం- రామాయ నమః

ఓం శ్రీరామ జయ రామ

జయ జయ రామ

**బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు** గారిచే
"శ్రీ మహారామాయణ ప్రవచనముల" సందర్భంగా
**కీ॥శే॥ దొంతంశెట్టి వీరరాఘవరావు**
(Founder, Sri Kodanda Rama Rice Mill
Kakinada) గారి కుమారుడు మల్లన్న
శుభాభినందనలతో...

సత్యదేవ, సెల్ : 94406 96980